విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా
స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల
వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189

TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA



హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్,జగిత్యాల సోమవారం 17 మార్చి 2025 పేజీలు : 3 వెల : 2.00

## ఎయిర్‌పోర్టును సాధించి మీ ముందు నిల్చున్నా రేవంత్



ఉమ్మడి వరంగల్ ప్రాంతం అంటే తనకు ఎంతో అభిమానమని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. జనగామ స్టేషన్‌ఘన్‌పూర్‌లో రూ.800 కోట్ల విలువైన ప్రగతి కార్యక్రమాలను సీఎం ప్రారంభించి మాట్లాడారు.నిరంకుశత్వానికి వ్యతిరేకంగా వరంగల్ గడ్డ నుంచి ఎన్నో పోరాటాలు జరిగాయని గుర్తు చేశారు. గత ఎంపీ ఎన్నికల్లో వరంగల్‌కు ఎయిర్‌పోర్టును తీసుకొస్తానని మాటిచ్చానని.. చెప్పినట్టుగానే ఎయిర్‌పోర్టును సాధించి మీ ముందు నిల్చున్నానని చెప్పారు.

## కేసీఆర్‌కు సీఎం రేవంత్ క్షమాపణలు చెప్పాలి



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అబద్ధాలకు బ్రాండ్ అంబాసిడర్‌గా మారారని భారాస ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్‌రావు మండిపడ్డారు.కేసీఆర్ పదేళ్లు రాష్ట్రాన్ని నంబర్ వన్‌గా చేసి దేశానికి ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. అలాంటి వ్యక్తిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. గతంలో ప్రతిపక్షంలో ఉన్న జానారెడ్డిని కేసీఆర్ గౌరవించారని గుర్తు చేశారు.కేసీఆర్‌పై చేసిన అనుచిత వ్యాఖ్యలను శనివారం శాసనసభలో రేవంత్‌రెడ్డి మార్చారని ఆరోపించారు. "సీఎం రేవంత్ రెడ్డి వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్నారు. దీనికి సీఎం క్షమాపణలు చెప్పాలి. ఏకపక్షంగా భారాస ఎమ్మెల్యే జగదీశ్వర్‌రెడ్డిని సస్పెండ్ చేశారు. గతంలో ఎల్‌ఆర్‌ఎస్ ఉచితమని కాంగ్రెస్ నేతలు అన్నారు. అధికారంలోకి వచ్చాక డబ్బులు వసూలు చేస్తున్నారు" అని హరీశ్‌రావు విమర్శించారు.

## రేవంత్ ఆత్మవిశ్వాసంతో ప్రభుత్వాన్ని నడుపుతున్నరు కూనంనేని




సీఎం రేవంత్ రెడ్డి పూర్తి ఆత్మవిశ్వాసంతో ప్రభుత్వాన్ని ముందుకు తీసుకెళ్తున్నారని సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు.అయితే, సమన్వయంలో మాత్రం కొంత లోపం కనిపిస్తున్నదని, దానిని సరిదిద్దుకోవాలని సూచించారు. శనివారం అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై చర్చ సందర్భంగా కూనంనేని సాంబశివరావు మాట్లాడారు. కొత్తగూడెం, రామగుండం ఎయిర్?పోర్టులు రాకుండా కుట్రలు చేస్తున్నారంటూ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి కుమారుడు, ఎంపీ వంశీ తనకు చెప్పారని, ఆ కుట్రలను తిప్పికొట్టి ఎయిర్ పోర్టులను తీసుకొచ్చేలా కృషి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. రైతులను ఆదుకున్నట్టే 2 కోట్ల మందికిపైగా ఉన్న అసంఘటిత కార్మికుల సంక్షేమానికీ ప్రత్యేక చొరవ తీసుకోవాలని అన్నారు. కాగా, సీఎంను కలిసేందుకు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య వచ్చినా.. ఆయనకు అపాయింట్?మెంట్? ఇవ్వకపోవడం ఆవేదనకు గురిచేసిందని తెలిపారు.

## ప్రతి నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం

# మంత్రి పొంగులేటి



రాష్ట్రవ్యాప్తంగా 587 మండలాలలోని 587 గ్రామాలు పైలెట్ ప్రాజెక్టుగా తీసుకొని ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ప్రారంభిస్తున్నట్టు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు.ఇల్లందు మండలం పూబల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి గృహ నిర్మాణ, సమాచార, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్థానిక ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్యతో కలసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రతి నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు ప్రభుత్వం చేస్తుందని తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సరిగా లేకపోయినా ఇచ్చిన మాట మేరకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు కొనసాగిస్తామని తెలిపారు.ఇల్లందు మండలంలో ఎంపిక చేసిన పూబెల్లి గ్రామంలో 83 మంది అర్హులను గుర్తించగా వర్ష సుధా అనే లబ్ధిదారి ఇంటి నిర్మాణానికి మంత్రి శంకుస్థాపన చేశారు. భద్రాద్రి జిల్లాలోనే ఇక్కడ ఇందిరమ్మ నిర్మాణాలు ఇల్లందు నియోజక వర్గం నుంచి ప్రారంభమయ్యాయి. అనంతరం ఇల్లందు పట్టణంలో వంద పడకల ఆసుపత్రి నిర్మాణానికి మంత్రి ఎమ్మెల్యే కోరం కనకయ్యతో కలిసి శంకుస్థాపన చేశారు.ప్రతిపక్షాలు ఎంత కాకి గోల చేసినా.. ప్రభుత్వం పేదవారి సంక్షేమానికి చేసే కార్యక్రమాలను కొనసాగిస్తుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## బేటీ బచావో బేటీ పడావోతో ఆడపిల్లలకు భరోసా

## ప్రభుత్వ స్కూల్ బాలికలకు సైకిళ్ల అందజేత




ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి చదువుతూ సైకిల్ అవసరం ఉన్న బాలికలందరికీ అందజేస్తామని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ హామీ ఇచ్చారు.మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమం ద్వారా 100 మంది ప్రభుత్వ పాఠశాల బాలికలకు శనివారం సైకిళ్లను అందజేశారు.కరీంనగర్ లోని టీఎన్జీవో ఫంక్షన్ హాల్లో జరిగిన ఈ కార్యక్రమానికి కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమం ప్రారంభించి పదేళ్లవుతున్న నేపథ్యంలో సైకిళ్లు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. వచ్చే విద్యాసంవత్సరంలో టెన్త్ చదివే ఆడపిల్లలకు సైకిల్ అందిస్తామని తెలిపారు.గర్ల్స్ హాస్టళ్లకు వాషింగ్ మిషన్స్ ఇస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ మెంబర్ శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను
స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA

## పొట్టిశ్రీరాములు పేరు మార్పు

## సీఎం రేవంత్ పై ఆర్యవైశ్యుల ఆగ్రహం



హైదరాబాద్లోని పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ పేరు మార్పును ఆర్యవైశ్యులు వ్యతిరేకిస్తున్నారు. విశ్వవిద్యాలయానికి ఆయన పేరునే కొనసాగించాలని వారు డిమాండ్ చేస్తున్నారు.పేరు మార్పుపై రేవంత్ రెడ్డిపై ఆర్యవైశ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలుగువిశ్వవిద్యాలయంకు పొట్టి శ్రీరాములు పేరునే కొనసాగించాలని వారు డిమాండ్ చేశారు. దేశభక్తుడైన అమరజీవి పొట్టిశ్రీరాములును కాంగ్రెస్ అవమానిస్తోందంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశస్వాతంత్ర్యం కోసం హరిజన గిరిజన హక్కుల కోసం భాషా ప్రయుక్త రాష్ట్రాలకోసం తన ప్రాణాలను అర్పించిన పొట్టిశ్రీరాములును ఆంధ్రాకు చెందిన వ్యక్తిగా పరిగణించడం సరైందికాదని మండిపడ్డారు.కోట్ల విజయభాస్కర్ రెడ్డి స్టేడియం పేరు, కాసు బ్రహ్మానందారెడ్డి పార్కు పేరు, రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు పేరు మార్చే దమ్ము సీఎం రేవంత్ కు ఉందా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలుగు విశ్వవిద్యాలయం పేరుమార్పు విషయంలో రాజకీయ పార్టీల మద్దతు కోరుతామని ఆర్యవైశ్య మహాసభ ప్రతినిధులు ప్రకటించారు.పొట్టి శ్రీరాములు పేరిటనున్న తెలుగు విశ్వవిద్యాలయానికి ఆ పేరును తొలగిస్తూ అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టడంపట్ల కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ఈనెల 19న రాష్ట్ర బడ్జెట్లో గొర్రెల పంపిణీ నగదు బదిలీ కోసం నిధులు కేటాయించాలి



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మార్చి 16 (మనవార్త ప్రతినిధి )** భద్రాద్రి కొత్తగూడెంలి కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలుపరుచాలి అధికారంలోకి వస్తే గొర్రెల పెంపకందారులందరికీ రెండు లక్షల నగదు బదిలీ చేస్తామని ఇచ్చిన మాటను అమలు చేయాలని డిమాండ్ చేస్తుంది. ఈనెల 19 న రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టబోయే బడ్జెట్లో గొర్రెల పంపిణీ కోసం నిధులు కేటాయించి గొర్రెల పంపిణీ ప్రతి ఒక్క యూనిట్ రెండు లక్షల నగదు బదిలీ ద్వారా గొర్ల పంపిణీ అమలు చేయాలని గొర్రెలు మేకల పెంపకందారుల సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుంది. గత ప్రభుత్వం గొల్ల కురుమల అభివృద్ధి కోసం గొర్రెల పంపిణీ అమలు చేస్తామని సగం మంది గొల్ల కురుమలకు గొర్రెలు పంపిణీ చేసింది మిగతా సగం మందికి గొర్రెలు పంపిణీ చేస్తామని డీడీలు కట్టించుకుని గొర్లు పంపిణీ చేయకుండా గొల్ల కురుమలందరినీ మోసం చేసిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు గొర్రెల పంపిణీ కోసం 2 లక్షల రూపాయలు గొల్ల కురుమల అకౌంట్లో వేస్తానని చెప్పి మూడు సంవత్సరాల క్రింద కట్టిన డీడీలను వాపస్ చేసి గొల్లకురుమలను మోసం చేసింది రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే బడ్జెట్లో గొర్రెల పెంపకందారుల అభివృద్ధి కోసం కేటాయించి గొల్ల కురుమల కుటుంబాలు ఆదుకోవాలని జీఎంపీఎస్ జిల్లా కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. గొర్రెలు చనిపోతే ఇన్సూరెన్స్ ఇవ్వాలని. ప్రమాదవశాత్తు చనిపోయిన గొర్లకాపర్లకి 10 లక్షల ఎక్స్గ్రేషియా ఇవ్వాలని 50సంవత్సరాలు దాటిన గొల్ల కురుమలకు 5000/ పెన్షన్ ఇవ్వాలని. గొర్ల మేత కోసం ప్రతి గొర్రెల సహకార సంఘం సొసైటీ కి 20 ఎకరాల ప్రభుత్వ భూములలో గడ్డి పెంచి ఇవ్వాలని డిమాండ్ చేశారు సోసైటీ ఎన్నికలు నిర్వహించకుండా సొసైటీలను నిర్వీర్యం చేయడం కోసం ప్రయత్నిస్తుంది ఆయన మండిపడ్డారు.

## స్టాప్ ఇల్లీగల్ డంపింగ్ ఇన్ హిందూ గ్రేవ్ యార్డ్



**-అల్వాల్ బల్దియా కార్యాలయాన్ని ముట్టడిస్తాం..**

**మల్కాజ్గిరి జిల్లా మార్చ్ 16 మన వార్త జిల్లా ప్రతినిధి అంతోని** : అల్వాల్ జిహెచ్ఎంసి సర్కిల్ పరిధిలోని 133 డివిజన్ మచ్చ బొల్లారం లోని స్మశానవాటికలోని అక్రమ డంపింగ్ యార్డును తొలగించి అక్రమ నిర్మాణాలను నిలిపివేయాలని కోరుతూ డంపింగ్ యార్డులోని చెత్తలోనే కూర్చొని ధర్నా నిర్వహించిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి "స్టాప్ ఇల్లీగల్ డంపింగ్ "ఇన్ హిందూ గ్రేవ్ యార్డ్" అనే నినాదంతో దాదాపు నలభై కాలనీల ప్రజలతో కలిసి ధర్నా నిర్వహించారు. భారీగా స్థానికులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ..",ప్రజారోగ్యాన్ని, హిందూ సాంప్రదాయాలను మనోభావాలను లెక్క చేయకుండా ఇష్టానుసారం అధికారులు వ్యవహించడం సమంజసం కాదని , డంపింగ్ యార్డులో కుప్పలు కుప్పలుగా పేరుకుపోయిన భయంకరమైన చెత్త వల్ల ప్రజాజీవనం కాలుష్యభరితమై, చిన్న పిల్లలు,వృద్ధుల ఆరోగ్యాలు ప్రశ్నార్ధకంగా మారాయని, భూగర్భ జలాలు కాలుష్యమవుతున్నాయని, పర్యావరణం పూర్తిగా కాలుష్య భరితంగా మారిందని, అధికారులు కార్పొరేట్ సంస్థలకు తొొత్తులుగా పనిచేయడం మానుకోవాలని. ఈ సమస్య పరిష్కారం అయ్యేంతే వరకు ప్రతి రోజూ ధర్నా నిర్వహిస్తామని, అవసరమైతే అల్వాల్ బల్దియా కార్యాలయాన్ని ముట్టడిస్తామని, ముఖ్యమంత్రి దృష్టికి కూడా ఈ సమస్యను తీసుకెళ్లి, అవినీతి అధికారుల పై చర్యలు తీసుకుంటామని అన్నారు.

## ఐక్యత ఫౌండేషన్ ద్వారా ఉద్యోగ అవకాశాలు పొందిన మహిళలతో ముఖాముఖి



**(మార్చి 16 మన వార్త ప్రతినిది):** కల్వకుర్తి ఐక్యత ఫౌండేషన్ కార్యాలయంలో ప్రత్యేక సమావేశాన్నినిర్వహించినఐక్యతఫౌండేషన్. చైర్మన్ టాస్క్. సి. ఓ. ఓ. సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి. ఈసందర్భంగావారిఅభిప్రాయాలను వినడం,ఉద్యోగ సంబంధిత అనుభవాలను పంచుకోవడం, భవిష్యత్ అవకాశాలపై మార్గదర్శనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం ద్వారా మరింత మంది యువతకు ఉపాధి కల్పించే దిశగాపనిచేయాలని,నియోజకవర్గంలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే ఫౌండేషన్ సంకల్పం అని తెలియజేస్తూఉద్యోగ అవకాశాల కోసం శిక్షణా కార్యక్రమాలనునిర్వహించేందుకు ఈ నెల 25 వ తారీఖునసుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళాతో పాటు మరిన్ని ప్రత్యేకప్రణాళికలురూపొందించనున్నామని ఈ సంధర్భంగా తెలియజేయడం జరిగింది.

## ఎల్ఈడి టీవీ బహుకరించిన మోరె గణేష్...



**శంకరపట్నం:మార్చి/ 16(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)** శంకరపట్నం మండలం మొలంగూర్ గ్రామానికి చెందిన కోరపెల్లి శివప్రసాద్- పింకీల వివాహం ఆదివారం జరగగా వివాహా వేడుకకు ముఖ్య అతిథిగా హాజరైన యువజన సమితి రాష్ట్ర కార్యదర్శి మోరె గణేష్-విజయ దంపతులు రూ.15 వేల విలువగల ఎల్ఈడి టీవీ ని నూతన దంపతులకు కానుకగా అందజేశారు. ఈ కార్యక్రమంలో నెలవేని రమేష్,తాళ్ల మోహన్, కాలేసి కరుణాకర్,ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# మా భూములు మాకే అంటున్న దళితులు...

**-మా భూములు మాకు ఉండకుంటే ప్రాణ త్యాగానికైనా సిద్ధం...**

**-హెచ్చరిస్తున్న ఎల్కతుర్తి మండలం లోని చింతలపల్లి గ్రామస్తులు...**

**ఎల్కతుర్తి మార్చ్ 16( మన వార్త ప్రతినిది )**

ఎల్కతుర్తి మండల కేంద్రం శివారులోని చింతలపల్లి గ్రామ పరిధి లో సర్వే నెంబర్. 385/389/392/381 సర్వే నెంబర్ గల దళితుల భూములు అక్రమంగా లాక్కొని ప్రభుత్వం ట్రిబుల్ ఐటీ కి సంబంధించిన భవనాలు నిర్మించుటకు ప్రభుత్వం సిద్ధం అవుతుంది. ఈ విషయాన్ని గ్రహించిన చింతలపల్లి గ్రామస్తులు ఎస్సీ మాదిగ కులానికి చెందినవారు. మాకు ఎల్కతుర్తి శివారులో సర్వేనెంబర్. 385లో 16 ఎకరాలు,392లో అందాద 40 ఎకరాలు,389లో 30 ఎకరాలు గతంలో అసైన్ పట్టాలు మంజూరు ఇచ్చినారు. లావని పట్టా పాస్ బుక్ ప్రభుత్వం నుంచి వచ్చాయి. అందాద గత 50 సంవత్సరాల నుంచి మా పూర్వీకుల నుండి అందులో సేద్యం చేసుకుని పంట పండించుకుంటూ మా కుటుంబ పోషణ చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాం. అలాగే సర్వే నెంబర్ 389లో ప్రతాప్ రెడ్డి కుంట మరియు మల్లయ్య కుంట రెండు కలిపి స్వచ్ఛంద సంస్థ మరియు ప్రభుత్వ నిధులతో ఏర్పాటు చేసుకున్నాం. అలాగే అందులో స్మశాన వాటిక, పల్లె ప్రకృతి వనం, క్రీడ మైదానం కలదు. మా యొక్క వ్యవసాయ భూములకు వెళ్ళుటకు దారులు కూడా ఏర్పాటు చేసుకున్నాము. ఇందులో దాదాపు వందలది కుటుంబాలు జీవనాధారం. కనుక మా భూమి మాకే కావాలని చింతలపల్లి గ్రామస్తులు ఎస్సీ మాదిగ కులానికి చెందిన వందలాదిమంది తమగోరును వెళ్ళబుచ్చారు. కనుక తక్షణమే ప్రభుత్వం ఈ భూసేకరణ ఆపివేయాలి చింతలపల్లి గ్రామస్తులు డిమాండ్ చేశారు.

# ఎమ్మార్పీఎస్ రిలే నిరాహార దీక్షకు సంఘీభావం



**మార్చి16 మనవార్త ప్రతినిధి**

**-తెలిపిన మిషన్ భగీరథ మాజీ చైర్మన్ తలకొండవల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్...**

తెలంగాణరాష్ట్రముఖ్యమంత్రివర్యులు శ్రీ ఏనుముల రేవంత్ రెడ్డి నిండు అసెంబ్లీలో అసెంబ్లీ సాక్షిగా భారతదేశంలోని అన్ని రాష్ట్రాల కంటే ముందుగా తెలంగాణ రాష్ట్రంలోనే షెడ్యూల్ కులాల వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టి మాదిగల ఆకాంక్షను నెరవేరుస్తామని ప్రకటించింది తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అందర్నీ మోసం చేసినట్టే మాదిగలను కూడామోసంచేస్తున్నారన్నారుమాదిగ జాతి చిరకాల ఆకాంక్ష అయినావర్గీకరణనిసాధించుకునే క్రమంలో మందకృష్ణ నాయకత్వంలో ఏ పిలుపునిచ్చిన ఎక్కడ వెనకాడకుండా పోరాటంచేయాలన్నారు. తదనంతరం దీక్ష విరమింప చేసిన మాజీ జెడ్పిటిసి పద్మ నరసింహ మాజీ సర్పంచ్ పెరుమళ్ళ జోతయ్య, పోతుగంటి కుమార్, రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్,జగదీష్ రెడ్డిల దిష్టిబొమ్మలు దగ్ధం



**శంకరపట్నం:మార్చి 16(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**

తెలంగాణ రాష్ట్ర శాసనసభలో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు కేటీఆర్,జగదీష్ రెడ్డి అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ పట్ల ఏకవచనంతో ప్రవర్తించిన తీరును నిరసిస్తూ.. టీపీసీసీ పిలుపుమేరకు శంకరపట్నం మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద టీపీసీసీ సభ్యులు బత్తిని శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం కేటీఆర్,జగదీష్ రెడ్డిల దిష్టిబొమ్మలు దహనం చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పట్ల బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అనుచిత వ్యాఖ్యలు చేస్తూ అమర్యాదగా ఏక వచనంతో ప్రవర్తించిన తీరును ఖండించారు. ఒక దళితుడు స్పీకర్ స్థానంలో ఉన్నారని బీఆర్ఎస్ పార్టీ నాయకులు జీర్ణించుకోవడం లేదని ఇప్పటికైనా తీరు మార్చుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ఎండి షారుక్, బీసీ సెల్ ప్రెసిడెంట్ రెడ్డి పవన్, ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ బొజ్జ చంద్రమౌళి,మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండి జహంగీర్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆడెపు అజయ్,మాజీ ఉప సర్పంచ్ లు వెంగళ శ్రీనివాస్, అడితం కుమార్,సీనియర్ నాయకులు దేవునూరి కిష్టయ్య,కీసరి సంపత్,పల్లె పాపిరెడ్డి నాయకులు గొడిశాల ప్రవీణ్,అమీర్,ఆరిఫ్,శ్రావణ్, గ్రామ శాఖ అధ్యక్షులు గొట్టే మధు,రమేష్,బొంతల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## టిపిసిసి ఆదేశాలతో గంభీరావుపేట మండల కేంద్రాలలో కెసిఆర్ కేటీఆర్,జగదీశ్వర్ రెడ్డిల దిష్టిబొమ్మల దగ్దం



**గంభీరావుపేట మార్చి 16 మనవార్త ప్రతినిధి**

గంభీరావుపేట మండల కేంద్రము లో తెలంగాణ స్తూపం ముందు బిఆర్ఎస్ పార్టీ కి చెందిన కెసిఆర్ కెటిఆర్ జగధీశ్వర్ రెడ్డి లకు డౌన్ డౌన్ అంటూ నినాదాలతో వారి దిష్టిబొమ్మలను దగ్ధం చేయడం జరిగినది,ఆ పార్టీ నాయకులు దళిత నాయకుల పట్ల దళిత ప్రజా ప్రతినిధుల పట్ల అనుచితంగా, అమర్యాదగా,అవమాన పరిచే విధంగా ప్రవర్తిస్తున్నారు. మొన్న అసెంబ్లీలో స్పీకర్ ప్రసాద్ కుమార్ పట్ల ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి ఏక వచనంతో మాట్లాడి సభా మర్యాదను మంట గలిపారు. గతంలో ఎమ్మెల్యే సంపత్ కుమార్ ని అసెంబ్లీ నుంచి బర్తరఫ్ చేశారు, లోక్ సభ స్పీకర్ గా తెలంగాణ బిల్లు పాస్ చేసిన మీరా కుమార్ తెలంగాణకు వచ్చి కేసీఆర్ అపాయింట్మెంట్ అడిగితే ఇవ్వలేదు. దళిత ముఖ్యమంత్రి చేస్తానని మోసం చేశారు. ఇలా అనేక రకాలుగా దళితులను మోసం చేశారు. ఈ విషయంలో టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శ్రీ మహేష్ కుమార్ గౌడ్ సూచనల మేరకు ఇ రోజు తెలంగాణ స్తంభం ముందు గంభీరావుపేట మండల కేంద్రములో ఆదివారం రోజున కెసిఆర్ కేటీఆర్, జగదీశ్వర్ రెడ్డిల దిష్టిబొమ్మలను దగ్ధం చేసి దళితుల పట్ల, దళిత నాయకుల పట్ల బిఆర్ఎస్ వైఖరిని ఖండించారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ అధికార ప్రతినిధి పర్శ హన్మండ్లు జిల్లా ఉపాధ్యక్షులు కొమిశెట్టి తిరుపతి, జిల్లా ప్రధాన కార్యదర్శి మూల రామంచెంద్రారెడ్డి, సోషల్ మీడియా (గౌరి) శంకర్, ప్రసాద్ రావు పార్టీ సీనియర్ నాయకులు భూమరాజం పర్శరాములు నాగరాజు గౌడ్, సురేష్ ,రాజులు రాజశేఖర్, రాఘవేంద్ర రెడ్డి, నర్సింహులు, లచ్చయ్య, మహెందర్, నాంపల్లి ,ప్రవీణ్ కుమార్ ,యండి యదుల్లా, లక్ష్మణ్, యండి అజాం, మల్లయ్య, భాలయ్య రాజు గౌడ్, అంజిరెడ్డి, రాజిరెడ్డి, ప్రభాకర్, మరియు వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు..



**జమ్మికుంట, మార్చి 17( మన వార్త ప్రతినిధి):**
వాసవి క్లబ్ జమ్మికుంట అధ్వర్యంలో అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.స్థానిక గాంధీ చౌరస్తాలో పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు అయితు రమేష్, కార్యదర్శి గుడివాడ వెంకట సతీష్, కోశాధికారి రేణికుంట రాజు, జిల్లా బాధ్యులు తంగలపల్లి రాజ భాస్కర్, అకినపల్లి శ్రీనివాస్, గంప సురేందర్, వ్యాంసాని రమేష్ బాబు, రావికంటి మధుబాబు, పూర్వ అధ్యక్షులు అయిత సుధాకర్, మరియు వాసవి క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీలు రాజీవ్ యువ వికాస పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి



**-బీసీ అజాది రాష్ట్ర అధికార ప్రతినిధి బొంగోని అభిలాష్ గౌడ్..**

**శంకరపట్నం:మార్చి16 (మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**
రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ బీసీల స్వయం ఉపాధి నిమిత్తం రూ.3 లక్షల వరకు కార్పొరేషన్ లోన్ కొరకు దరఖాస్తులు ఈ నెల 17 నుండి ఏప్రిల్ 5 వరకు ఆన్లైన్ లో అప్లై చేసుకోవాలని బీసీ ఆజాది రాష్ట్ర అధికార ప్రతినిధి బొంగోని అభిలాష్ సూచించారు.బీసీలు స్వయం ప్రాతిపదికగా ఎదగడానికి ఈ పథకం ఉపయోగపడుతుందని వీటిని నిరుద్యోగ బీసీ యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# క్రీడల వల్ల శారీరక ధృఢత్వం, మానసిక ఉల్లాసం కలుగుతుంది..



**-హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ప్రణవ్..**

**హుజురాబాద్,మార్చి 17( మన వార్త ప్రతినిధి):**
క్రీడలకు కాంగ్రెస్ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని హుజురాబాద్ వేదికగా హాకీ టోర్నమెంట్ జరగడం వల్ల గ్రామీణ ప్రాంతాలలోకి కూడా హాకీ పట్ల అవగాహన పెరుగుతుందని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.ఆదివారం నాడు హుజురాబాద్ పట్టణంలోని హైస్కూల్ మైదానంలో నిర్వహించిన హాకీ టోర్నమెంట్ ను ఆయన ప్రారంభించారు.అనంతరం ఈ టోర్నమెంట్లో పాల్గొంటున్న క్రీడాకారులతో కరచాలనం చేసి గొప్పగా రాణించాలని చెప్పారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న పేద క్రీడాకారులకు అధిక ప్రాధాన్యత ఇస్తూ వారి ప్రతిభను వెలికి తీయడానికి ఇలాంటి టోర్నమెంట్లు మరెన్నో ఉపయోగపడతాయని అన్నారు.ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# బైక్ యాక్సిడెంట్ చేసిన వారిపై కేసు నమోదు

**జమ్మికుంట, మర్చి 16(మనవార్త)**
జమ్మికుంట పట్టణ పోలీసులు మాట్లాడుతూ ఎండి ఆసిఫ్ ఖాన్ తండ్రి యూసఫ్ ఖాన్, గ్రామం శాలపల్లి అనునతను పిఎస్ కి వచ్చి తన తండ్రి యూసఫ్ ఖాన్ మరియు తన తల్లి పర్వీన్ ఇద్దరూ కలిసి వారి యొక్క ద్విచక్ర వాహనంపై హుజురాబాద్ నుండి జమ్మికుంట కి వస్తుండగా జమ్మికుంట శివారులో గల హెచ్పి పెట్రోల్ పంప్ వద్దకి చేరుకునేసరికి వెనక నుండి ద్విచక్ర వాహనంపై అతివేగంగా మరియు అజాగ్రత్తగా నడుపుతూ వచ్చి యూసఫ్ ఖాన్, పర్వీన్ వెళ్తున్న బండికి ఢీకొనగా వారు ఇరువురు కింద పడగా ఫిర్యాదు యొక్క తల్లికి తలకి మరియు రెండు దవడ బొక్కలు విరిగినాయి మరియు ఐదు పళ్ళు ఊడిపోయినాయి అని దరఖాస్తు ఇవ్వగా కొడాలి గట్టయ్య యాదవ్ పై కేసు నమోదు చేయడమైనదని తెలిపారు.

# జగదీశ్వర్ రెడ్డి, కేటీఆర్ దిష్టిబొమ్మ లు దహనం..



**జమ్మికుంట, మార్చి 16( మన వార్త ప్రతినిధి):**
తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌పై అసెంబ్లీలో బిఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి ఏకవచనంతో, అమర్యాదగా ప్రవర్తించిన తీరుకు నిరసనగా జమ్మికుంట మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వీరమనేని పరుశురామరావు ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు స్థానిక గాంధీ చౌరస్తాలో జగదీశ్ రెడ్డి, కేటీఆర్ దిష్టిబొమ్మ లను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ గత పది సంవత్సరాలలో దళితులకు అన్యాయం చేయడం యావత్ తెలంగాణ చూసింది మరియు దళితులను ఏ రోజు కూడా పట్టించుకోనిహో బీఆర్ఎస్ ప్రభుత్వం, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే దళిత స్పీకర్ ని నియమించడం జరిగిందని గుర్తు చేశారు. ఒక దళితుడుని స్పీకర్ గా జీర్ణించుకోలేని జగదీశ్వర్ రెడ్డి, కేటీఆర్ లు అవమానించడం ,ఏకవచనతో మాట్లాడిన అహంకారం దోరణిని ఖండిస్తున్నామని అన్నారు.జగదీష్ రెడ్డి, కేటీఆర్ ను ఎమ్మెల్యే పదవి నుంచి బర్త్ రఫ్ చేయాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ పార్టీ నాయకులను, కార్యకర్తలను కించపరిచేలా మాట్లాడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు .ఈ కార్యక్రమంలోహో వ్యవసాయ మార్కెట్ చైర్పర్సన్ పుల్లూరి స్వప్న-సదానందం,వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మొలుగూరి సదానందం, డీ సీ సీ ప్రధాన కార్యదర్శి గూడపు సారంగపాణి,మహిళా పట్టణ అధ్యక్షురాలు పూదరి రేణుక-శివకుమార్ గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పర్లపెల్లి నాగరాజు, యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ అకినపల్లి శ్యామ్,యూత్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి బిజిగిరి శ్రీకాంత్, నాయకులు అంబాల రాజ్ కుమార్, సాంబశివరెడ్డి,వాసాల రామస్వామి,వానరసి జాన్, గాజ వీర గోపాల్, రాచపల్లి శ్రీనివాస్, లింగారావు, వెంకటేష్, గోలి రవి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.


# జగదీశ్వర్ రెడ్డి ని బర్తరఫ్ చేయాలి..

**-పీసీసీ సభ్యులు పత్తి కృష్ణా రెడ్డి..**



**జమ్మికుంట, మార్చి 17( మన వార్త ప్రతినిధి):**
రాష్ట్ర ముఖ్యమంత్రిని, కుటుంబ సభ్యులను దూషిస్తూ వీడియోలు పెట్టించడం హేయమైన చర్య అని పీసీసీ సభ్యులు పత్తి కృష్ణా రెడ్డి అన్నారు. పీసీసీ సభ్యులు పత్తి కృష్ణా రెడ్డి పట్టణంలోని తన నివాసంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీ ఆర్ ఎస్ అవినీతికి వ్యతిరేకంగా ప్రజలు కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే బీ ఆర్ ఎస్ నాయకులు తట్టుకోలేక పోతున్నారని అన్నారు.కాంగ్రెస్ పార్టీ దళిత స్పీకర్ ను నియమిస్తే హర్షించాల్సింది పోయి స్పీకర్ ని ఏకవచనంతో మాట్లాడి కించపరిస్తే జగదీశ్వర్ రెడ్డి ని సమర్ధించడం బీ ఆర్ ఎస్ నాయకుల విచక్షణ రహితకు నిదర్శనం అని అన్నారు.తక్షణమే జగదీశ్వర్ రెడ్డి శాసనసభ సభ్యత్వాన్ని రద్దు చేయాలని కోరారు.బీసీ కులగణన చేసి రాష్ట్రం లోని బీసీ లకు మేలు చేయాలని కాంగ్రెసు చేస్తుంటే అడ్డుకోవడం సరికాదు అన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రిని, కుటుంబ సభ్యులను దూషిస్తూ వీడియోలు పెట్టించడం హేయమైన చర్య అని ఆగ్రహం వ్యక్తం చేశారు.హుజూరాబాద్ శాసన సభ్యులు పాడి కౌశిక్ రాష్ట్ర ముఖ్యమంత్రి ని మూడు లక్షల కుక్కలకు నాయకుడనటం సరికాదని,నిన్ను నీ వెంట ఉన్న ప్రజా ప్రతినిధులను ఏమని పిలవాలని ప్రశ్నించారు. ఒక శాసన సభ్యుని హెూదాలో ఉండి సోయి మరచి మాట్లాడుతున్నారని అన్నారు.కౌశిక్ రెడ్డి నోరు అదుపులో పెట్టుకోవాలని,పిచ్చి పిచ్చి గా మాట్లాడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు.నియోజకవర్గం లో తిరగాలంటే నోరు అదుపులో పెట్టుకోని జాగ్రత్తగ మాట్లాడాలని,కాంగ్రెస్ కార్యకర్తల, నాయకుల జోలికి వస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మండల అధ్యక్షులు పరుశరామరావు,వ్యవసాయ మార్కెట్ వైస్ ఛైర్మెన్ సత్తి రెడ్డి,ఇల్లందకుంట మాజీ మండల అధ్యక్షులు రామా రావు, దిడ్డి రాము,వంగ రామకృష్ణ,వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు దీక్షిత్ గౌడ్,సూర్య,ముద్దమల్ల రవి,కోడెం రజిత,తోట స్వప్న,గొడుగు మానస,కోడెం శ్రీను,తిరుపతి రెడ్డి,గడ్డి శ్రీను, శ్రీధర్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

# కోర్ట్ చిత్రం 3 రోజుల్లో 20 కోట్లతో సంచలనం




విలక్షణ నటుడిగా రాణిస్తున్న ప్రియదర్శి లీడ్ రోల్‌లో కొత్త డైరెక్టర్ రామ్ జగదీష్ కాంబినేషన్‌లో నేచురల్ స్టార్ నాని నిర్మాణంలో వచ్చిన సినిమా కోర్ట్ – స్టేట్ వర్సెస్ ఏ నోబడి . హెూలీ పర్వదినం సందర్భంగా మార్చి 14న ప్రేక్షకుల ముందుకొచ్చిన ఈ సినిమా కలెక్షన్ల వర్షం కురిపిస్తోంది. రెండ్రోజుల్లో ఏకంగా రూ.9 కోట్ల వసూళ్లతో బాక్సాఫీస్ దుమ్మురేపుతోంది. మరి మూడో రోజైన ఆదివారం ఈ కోర్ట్ డ్రామా ఎన్ని కోట్ల వసూళ్లు రాబట్టిందో ట్రేడ్ పండితుల అంచనాను పరిశీలిస్తే :కోర్ట్ చిత్రంలో హర్ష్ రోషన్, సాయికుమార్, శివాజీ, హర్షవర్ధన్, రోహిణి, రాజశేఖర్ అనింగి, సురభి ప్రభావతి, విషికా కీర్తి, శ్రీదేవి అపాళ్ల తదితరులు కీలకపాత్రలు పోషించారు. విజయ్ బుల్గానియన్ సంగీత దర్శకత్వం వహించారు. వాల్ పోస్టర్ సినిమా బ్యానర్‌పై ప్రశాంతి త్రిపిర్నేనేని ఈ సినిమాను దాదాపు రూ. 10 కోట్ల బడ్జెట్‌తో నిర్మించగా.. నేచురల్ స్టార్ నాని సమర్పకుడిగా వ్యవహరించారు.కోర్ట్ చిత్రం 3 రోజుల్లో 20 కోట్లతో సంచలనం.